తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి





## ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవం

**నడిగూడెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



స్థానికంగా ఎఐటియుసి ఆవిర్భావ దినోత్స వాన్ని సోమవారం సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు పల్లపు శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. సమస్యల సాధనకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాస వేడుకలు

**నడిగూడెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



కార్తీక మాసంలో భాగంగా సోమవారం వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు వేకువజామున తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించారు. దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా చేపట్టిన అభిషేకాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో చేపట్టిన అభిషేకాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేణుగోపాలపురం, తెల్లబెల్లి, రత్నవరం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయుస్వామి దేవాలయాల్లో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. తీర్ధప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# పేదల పెన్నిధి ఇందిరా గాంధీ

**కోదాడ టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



దేశంలో పేద ప్రజల అభ్యున్నతికి సంక్షేమ కార్యక్రమాలను పేదవాడికి అందించాలని జాతీయాకరణ భూములపై సీలింగ్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేదల పెన్నిధిగా పేద ప్రజలందరి హృదయాల్లో నిలిచారని టిపిసిసి రాష్ట్ర కర్యాదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. సోమవారం దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్డు నందు ఇందిరా గాంధీ శిలా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. నాటి నుండి నేటి వరకు దేశంలో ఆర్థిక వ్యవస్థ పరుగులు పెట్టించారని, ప్రపంచ దేశాలకు భారత్ సత్తా చాటారని పేర్కొన్నారు. నేటి పాలకులు దేశాన్ని తాకట్టు పెట్టే విధంగా పరిపాలిస్తున్నారని నిత్యావసర సరుకులపై జీఎస్టీ పేరుతో దండుకుంటున్నారని ఆరోపించారు. దేశంలో పేదవాడికి తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి బిజెపి పాలన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగవీటి రామారావు, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు పార సీతయ్య, చింతపాటి శ్రీనివాస్, నాయకులు ఆవుదొడ్డి ధనమూర్తి, బాల్‌రెడ్డి, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, కర్రి శివ సుబ్బారావు, అక్కిరాజు రజనీకాంత్, బాగ్దాద్, బాజాన్, వహీద్ అలి, సైదుబాబు, రేపూరి వెంకటాచారి, శ్రీనివాసరెడ్డి, శోభన్, దావల్ తదితరులు పాల్గొన్నారు.

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 31:** 500లకు పైగా చిన్న చిన్న సంస్థానాలను ఏకీకృతం చేసిన కార్యసాధకుడు సర్ధార్‌వల్లభాయ్ పటేల్ అని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏక్తాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఏక్తాదివాస్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశ



విభజన తర్వాత ఏర్పడ్డ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న గొప్ప నాయకుడని, అపరేషన్ పోలో ద్వారా నిజాం నుంచి హైదరాబాద్‌కు విముక్తి కలిగించిన పోరాట యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో మేనేజర్ ఎండీ అబ్దుల్ రషీద్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**హాలియా పబ్లిక్ స్కూల్‌లో:** హాలియా మున్సిపాలిటీలోని హాలియా పబ్లిక్ స్కూల్‌లో సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రావు, డైరెక్టర్ తడకమళ్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ గోపినాయర్, పీఈటీ రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**న్యాకిడ్స్ పాఠశాలలో:** హాలియాలోని న్యాకిడ్స్ పాఠశాలలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల చైర్మన్ మనాది రవీందర్ అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ దేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 31:** దేశానికి ఇందిరాగాంధీ సేవలు చిరస్మరనీయమని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలోని ప్రధాన సెంటర్‌లో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి , నిరుపేదలకు అండగా నిలిచిందని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ, టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, తక్కెళ్లపల్లి సైదులు, పాంపాటి శ్రీనివాస్, మిట్టపల్లి వాసులు, గడ్డం రమణయ్య, శివరామయ్య, హనుమంతరావు, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వర్కాల విష్ణువర్ధన్‌రెడ్డి, గౌస్, సర్ధార్‌నాయక్, యాదగిరిరెడ్డి, యువజన నాయకులు అజ్జు, సాజిద్, గార్లపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



**కోదాడ రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త** దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జాబిశెట్టి నాగప్రసాద్, మాజీ ఎంపిటిసి ఈర్ల అన్నపూర్ణమ్మ సీతారాంరెడ్డి, బండి చిన్నకోటయ్య, గునుగుంట్ల శ్రీనివాసరావు, పాపిశెట్టి సత్యం, బండి సత్యం, బలుకూరి దుర్గయ్య, కుక్కడపు గాంధీ, ఎస్‌కె జానీ, ఆత్మూరు నాగేశ్వరరావు, శ్రీధర్‌రెడ్డి, గిరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మునగాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



భారతదేశపు తొలి మహిళా ప్రధాని దివంగత ఇందిరా గాంధీ 38వ వర్ధంతిని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాం ధీ ప్రవేశపెట్టిన పథకాలు ఇంటింటా సౌభాగ్యాలని, పేదల పక్షపాతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బ్యాంకులను జాతీయాకరణ చేసి, గిరిజనుకుల భూమి పంపిణీ చేసిన వీరవనిత అని ఆయన కొనియాడారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని బలహీన వర్గాలకు గృహ సముదాయమని ఏర్పాటు చేసిన ఉక్కు మనిషి ఇందిరా గాంధీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మండవ చంద్రయ్య, ఉప్పుల జానకిరెడ్డి, కాసర్ల శ్రీనివాస్, కాలె సామేల్, వేనేపల్లి వీరబాబు, పాలపాటి ప్రవీణ్, కాసర్ల వెంకన్న, రషీద్, హరిబాబు, జె. శ్రీను, మచ్చ చంటి, జిల్లేపల్లి వినయ్, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**నేరేడుచర్లరూరల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామపంచాయితీ మేడారం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సమావేశాన్ని నిర్వహించారు. దళితులకు ఉన్న హక్కులను గురించి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న 100 యూనిట్ల విద్యుత్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరబోయిన స్వాతి, ఎంపిటిసి మండలరాజేష్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, వార్డెన్ భాస్కర్, పాల్గొన్నారు.

## దిర్శించర్లలో జాతీయ సమైక్యత దినోత్సవం

**నేరేడుచర్లరూరల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం భారతరత్న, ఉక్కుమనిషి, ఉప ప్రధాని సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాగంటి మాధవి, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పాతకోటి మార్తమ్మ, మాగంటి సైదులు, హరికృష్ణ సాగర్, జానమ్మ, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, యాదగిరి, సఖియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలి

**కోదాడ రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**




వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం అన్నారు. సోమవారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో ఆశా కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న జీవనశైలి, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలను గ్రామాల్లో గడప గడపకు తిరుగుతూ ప్రజలందరికీ అందించాలన్నారు. 30 సంవత్సరాలు దాటిన వారి వివరాలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వయోవృద్దులకు గురువారం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు క్షయ వ్యాధికి సంబంధించి చేస్తున్న ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి నెలా సమీప ఆరోగ్య కార్యకర్తల వద్దకు వెళిల పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా ప్రత్యేక శిక్షణ అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, డాక్టర్ శైలజ, వరమ్మ, సబిత, శిరోమణి, అంజయ్య, వినోద్, కుమారి, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండ ఎఐటియుసి జెండా

**కోదాడ రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

కార్మికుల హక్కుల సాధనలో ఎఐటియుసిది 102 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానమని, కార్మికులకు అండగా ఉంటే ఎన్నో కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించిందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ అన్నారు. ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొనగా ఎఐటియుసి సీనియర్ నాయకులు పోతురాజు సత్యనారాయణ సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920, అక్టోబర్ 31న కార్మికుల హక్కుల సాధన కోసం ఆవిర్భవించిన ఎఐటియుసి దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మొట్టమొదటి కార్మిక సంఘం ఎఐటియుసి అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమించి 24 కార్మిక చట్టాలను సాధించిందన్నారు. నాడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఉద్యమించి నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగకుండా పోరాడి అనేక ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచి నిరంతరం సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నాయకత్వంలో ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ లతీఫ్, జివి రాజు, జానీ, రాజశేఖర్, మోసిన్, రాఘవులు, ఉపేందర్, గూగుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక దీపోత్సవం

**మేళ్ళచెరువు అక్టోబర్ 31 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీవెంకటేశ్వరస్వామి, అయ్యప్పస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, దుర్గాదేవి ఆలయాలలో కార్తీక సోమవారం దీపోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. దీప ప్రార్ధనలు, ఆకాశ దీపోత్సవం, విశేష అర్చనలు శాస్త్రోక్తంగా కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయాల ధర్మకర్తలు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

**మేళ్ళచెరువు అక్టోబర్ 31 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో వేంచేసియున్న స్వయంభు శివలింగమునకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, హారతులు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, భజనలు, విశేష అర్చనలు ఘనంగా జరిగాయి. స్వయంభు శివలింగమును దర్శించుకున్న హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి దంపతులు ..స్వయంభు శివలింగమును హుజూర్‌నగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్ దంపతులు దర్శించుకునా న్నరు. గోత్ర నామాలతో అభిషేకములు చేయించుకున్నారు. భక్తి శ్రద్ధలతో స్వయంభు శివలింగము వెలిసిన చరిత్రను తెలుసుకున్నారు. ఆలయ మర్యాదలతో జడ్జి దంపతులను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్‌పందిళ్లపల్లి శంకరరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, కొండారెడ్డి, నర్సింహారెడ్డి, భారీ సంఖ్యలో భక్తులు, అయ్యప్పస్వామి దీక్షాపరులు పాల్గొన్నా రు.

## నేషనల్ యునిటి డే

**తిరుమలగిరి అక్టోబర్ 31 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ సిబ్బంది ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దివస్ నేషనల్ యునిటి డే పురస్కరించుకొని పుర పాలక కార్యాలయం నుండి తిరుమలగిరి ఎక్స్‌రోడ్డు వరకు మున్సిపల్ సిబ్బంది ర్యాలీలు నిర్వహించారు. మెయిన్ రోడ్డు ఆవరణలో మున్సిపల్ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపాల్టీ సిబ్బంది శ్రీలత, మెప్మా కోఆర్డినేటర్ వెంకన్న, ఆర్పీలు నాగేంద్ర, విమల, సుకన్య, లక్ష్మి, రమాదేవి, పద్మ, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, బిల్ కలెక్టర్ ఉమేష్, పరుశురాములు, సోమల్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్ధార్ పటేల్ జయంతి

**తిరుమలగిరి అక్టోబర్ 31 ప్రభాతవార్త**




తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో మారయ్య, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, పంచాయతీ కార్యదర్శులు బిన్‌జా, రాజు, వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డులో అవగాహన సదస్సు

**తిరుమలగిరి అక్టోబర్ 31 ప్రభాతవార్త**

పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మునిసిపాల్టీలోని 6వ వార్డులో అవగాహన సదస్సు నిర్వహించారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలు పౌర హక్కుల సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపాల్టీ 6వ వార్డు కౌన్సిలర్ శ్రీలత, సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలలో కార్తీక శోభ

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త**



పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో మొదటి సోమవారం నేరేడుచర్ల అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో భక్తులతో కిక్కిరిసి పోయారు. మహిళలు వేకువజాముననే పుణ్య స్నానాలు చేసి ఆలయంలోని ధ్వజ స్థంభాల వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాదశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసర ప్రాంతం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు స్థానిక టిఆర్‌ఎస్ నాయకులు నాగండ్ల శ్రీధర్ పులిహోర పంపిణీ చేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు.

## పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త**




భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు కోరారు. ఆయన సోమవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 13వ వార్డులో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతూ పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను అవగాహన చేసుకో వాలన్నారు. ఏమైనా సమస్యలు వస్తే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, ఏఈ ప్రవీణ్‌కుమార్, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో జాతీయ ఐక్యతా దినోత్సవం ర్యాలీ, ప్రతిజ్ఞ

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త**




జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాల్టీ బిసి గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం వేరు వేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ప్రధాన కూడలి వరకు మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మేనేజర్ అశోక్‌రెడ్డి, ఏఈ ప్రవీణ్‌కుమార్, పురపాలక సిబ్బంది, ఆర్పీలతో భారత్ మాతాకు జై, జాతీయ సమైక్యత వర్ధిల్లాలని ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రధాన కూడలివద్ద ప్రతిజ్ఞ చేశారు. బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

## ఘనంగా విశ్వబ్రాహ్మణ కార్తీక మాస వనభోజన మహోత్సవం

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త** నేరేడుచర్లలోని జాన్‌పాడ్ రోడ్డులో విశ్వ బ్రాహ్మణ సంఘం భవనంలో వీరబ్రహ్మేంద్రస్వామి కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ కార్తీక మాస వన భోజన మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల విశ్వ బ్రాహ్మణ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు కార్తీక మాస వ్రతాన్ని ఆచరించి అనంతరం నిర్వహించిన వన భోజన కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణులు, మాలధారణ చేసినఅయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వన భోజన మహోత్సవానికి సహకరించిన వారందరికి వీర బ్రహ్మేంద్రస్వామి కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు తూనికపాటి మల్లాచారి కృతజ్ఞతలు తెలిపారు.

## సోమప్పలో కార్తీక మాస పూజలు

**నేరేడుచర్లరూరల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలంలోని బూర్గులతండా గ్రామపంచాయితీ పరిధిలోని మూసీ నది ఒడ్డున ఉన్న శ్రీ భృగుమాలికసోమప్ప, సోమేశ్వర ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా మహా శివలింగానికి భక్తులు పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్‌రెడ్డి స్వార్థం కోసమే మునుగోడు ఎన్నికలు

**చిట్యాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త** కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్వార్థం కోసమే మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మేకల లింగ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నిక రాష్ట్ర భవిష్యత్, రాజకీయ భవిష్యత్‌కు సంబంధించిన ఎన్నిక అన్నారు. బిజెపి నాయకులు రాజకీయ స్వప్రయోజనం కోసం అనైతిక, అక్రమ పద్ధతుల ద్వారా తీసుకువచ్చిన ఎన్నిక అన్నారు. బిజెపి కాంగ్రెస్ సభ్యుడైన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి తన వ్యాపార సంస్థ అయినటువంటి సుశి ఇన్‌ఫ్రాకు రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టు లబ్ధి చేకూర్చి రాజగోపాల్‌రెడ్డి చేత రాజీనామా చేయించి ఈ ఉప ఎన్నిక తీసుకువచ్చారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు తాను రాజీనామా చేశానని రాజగోపాల్‌రెడ్డి పదే పదే అంటున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించాలని తన పదవిని రాజ్యాంగబద్ధంగా అసెంబ్లీలో మాట్లాడాలని, ప్రజలను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి అభివృద్ధి జరిగేటప్పుడు చూడాలని రాజీనామా చేసి తన పిరికితనాన్ని బయటపెట్టాడన్నారు. కాంగ్రెస్ పార్టీ తన తల్లిలాంటిదని పలుమార్లు చెప్పిన రాజగోపాల్‌రెడ్డి సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలపై కేసులు పెట్టిన బిజెపి పార్టీలో చేరి కాంగ్రెస్‌కు ద్రోహం చేశాడన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నిరుద్యోగులు, రైతులకు అన్యాయం చేస్తుందని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచిందన్నారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించారని, రాజగోపాల్‌రెడ్డి చేప్పే విషయంలో చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టిందని, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ ప్రభుత్వాలను పడగొట్టాలని చూస్తుందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను అమలు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో వామపక్షాలు బలపర్చిన టిఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, మండల కమిటీ సభ్యులు నారబోయిన శ్రీనివాస్, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సంక్షేమ పథకాలే తన గెలుపుకు నాంది పలకనున్నాయి

**– కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**

**చింతపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరుతున్న దృష్ట్యా ఓటర్లు గమనించి కారు గుర్తుకు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్నికాపాడాలని మాజీ మంత్రి జోగు రామన్న, మునుగోడు టిఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మర్రిగూడ మండల పరిధిలోని తిరగండ్లపల్లి, తమ్ముటపల్లి గ్రామాలలో ముమ్మర ప్రచార కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహంకారానికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఈ ఎన్ని కలు బిజెపికి గుణపాఠం కావాలని వారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి వేల కోట్లకు అమ్ముడుబోయిన రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం నేర్పాలన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి తప్ప ఈ మూ డేండ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన రాజగోపాల్‌రెడ్డి ప్రాంత అభివృద్ధి చేసింది శూన్యమనా న్నరు. ప్రజా స్వామ్యాన్ని, ఎమ్మెల్యే పదవిని ఢిల్లీలోని బిజెపికి తాకట్టుపెట్టి వేల కోట్లను కాంట్రాక్ట్‌కు తెచ్చుకొని ఎన్నికల బరిలో నిలబడి ప్రజలు చీదరించుకుంటునా న్నరన్నారు. ఐదు సంవత్సరాల కాలం పూర్తి కాకముందే అసెంబ్లీలో మాట్లాడలేక మునుగోడు ప్రాంత ప్రజల సమస్యలను ఏకరువు పెట్టలేక ఆడలేక గజ్జెలు బాగాలేవంటూ దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఇతర పార్టీకి అమ్ముడుపోయిన నాయకులకు ఓట్లు వేస్తారా, ప్రజల మధ్య ఉండి పని చేసే వారికి ఓటు వేస్తారా అని ఓటర్లకు విన న్నవించారు. తనను ఎన్నికలలో గెలిపించినట్లయితే మునుగోడును మరి ంత అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టే అభివృద్ధి ఫలాలే తమ గెలుపుకు నాంది పలుకుతుందన్నారు. ప్రతి ఒక్కరు మహిళలు, రైతులు, యువకులు ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సలీం, టిఆర్‌ఎస్ రా ష్ట్ర నాయకులు కార్పొరేటర్ అరుణ, గ్రామశాఖ అధ్యక్షుడు శివయాదవ్, మాజీ సర్పంచ్ నర్సింహగౌడ్, రజాక్, సంతోష్‌రెడ్డి, ఎంపిటిసి హరికృష్ణ, యా దగిరి, వెంకటాచారి, జంగయ్య యాదవ్, మిస్కిన్, నర్సింహ, జివి.రావు, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడలో ముమ్మర ప్రచారం

**చింతపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త** మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా మర్రిగూడ మండలకేంద్రంలో సోమవారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో పాల్వాయి స్రవంతి గెలుపు కోసం ప్రచార కార్యక్రమంను ఇంటింటి తిరుగుతూప్రచారం చేశారు. ప్రచారానికి ఒక్కరోజు గడువు ఉండటంతో గడప గడపకు తిరుగుతూ మహిళ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి కోట్లాది రూపాయలకు అమ్ముడు బోయిన రాజగోపాల్‌రెడ్డికి అవినీతి ప్రభుత్వానికి ప్రజలు ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన రాజగోపాల్‌రెడ్డి మునుగోడు ప్రాంత ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని, ప్రాంత అభివృద్ధికి సేవ చేసే వ్యక్తులే అమ్ముడుబోయిన మళ్లీ ఓట్ల కోసం ప్రజల ముందుకు రావడం సిగ్గు చేటనా న్నరు. ప్రజలను సేవ చేయలేని వ్యక్తులు అడవిలో ఉన్నా, ప్రజల మధ్య అంధకారమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం, మరో పక్క రా ష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుంటే మరో సంవత్సరం కాల వ్యవధిలో ఉప ఎన్నికలు తీసుకు రావడం ప్రజాస్వామ్యంలో ఈ విషయం చర్చగా మారిందన్నారు. మునుగోడు ప్రాంత ప్రజలు నిశ్శబ్ద విప్లవంతో మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె స్రవంతికి ఓట్లు వేసి బ్రహ్మరథం పట్టనున్నారన్నారు. మునుగోడులో పాల్వాయి స్రవంతి విజయం తధ్యమన్నారు. మునుగోడులో స్రవంతి గెలిస్తే బిజెపి, టిఆర్‌ఎస్‌లకు ఎన్నికలు చెంప పెట్టుగా మారనున్నాయన్నారు. ఈ ప్రచారంలో వీరివెంట చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, మాజీ జడ్‌పిటిసి జటావత్ హరినాయక్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి.సిరాజ్‌ఖాన్, నర్సిరెడ్డి, కుర్ర రాంసింగ్, తలారి శ్రీను, శేఖర్‌గౌడ్, పూల్‌సింగ్, కిషన్‌నాయక్, రవినాయక్, బి.మదార్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుగండ్లపల్లి చెక్ పోస్టు వద్ద రూ.5 లక్షలు పట్టివేత

**చింతపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మునుగోడులో జరగుతున్న ఉప ఎన్నికలలోభాగంగా తిరగండ్లపల్లి గ్రామం సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌సోమవారం పోలీస్ అధికారులు వాహనాలను ముమ్మర తనిఖీలు చేపట్టగా బిజెపికి చెందిన ఒక వాహనం నుండిరూ.5 లక్షలు తరలిస్తున్న డబ్బును అధికారులు సీజ్ చేశారు. ఎన్నికలు నవంబర్ 3న ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా గ్రామాలకు మద్యం, మనీ పంపిణీ జరగకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నారు. ఈ తనిఖీలలో చింతపల్లి డిప్యూటీ తహసిల్దార్ ఉమ, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయం

**– టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

**చింతపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా గత 15 రోజులుగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌లు ఎస్.లింగోటం, వద్దేపల్లి, చిట్టెంపాడు గ్రామాలలో ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కంకణాల వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పని చేసే వ్యక్తులకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిన వ్యక్తులకు మరోసారి అవ కాశం ఇవ్వకుండా, ప్రజల మధ్యలో ఉండి సేవ చేసే వ్యక్తులనే గెలిపించాలన్నారు. కోట్లాది రూపాయలు కాంట్రాక్ట్ ల పేరుతో రాజగోపాల్‌రెడ్డి మునుగోడు ప్రాంత ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని, వారిని మునుగోడు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకు దోహదపడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి పని చేస్తుంటే కాంగ్రెస్, బిజెపిలు కు మ్మక్కై కెసిఆర్‌పై లేని పోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. మునుగోడు ప్రాంత ప్రజలు ఎవరు ఏం మాట్లాడుతున్నారో గమనిస్తున్నారన్నారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి అహంకారానికి జరుగుతున్న ఎన్నికలు అని పేర్కొన్నారు. బిజెపి, కాంగ్రెస్‌లు ఎన్ని కుయుక్తులు పన్నినా మునుగోడులో గెలిచేది టిఆర్‌ఎస్ పార్టీ అన్నారు. అత్యధిక మెజార్టీతో కూసుకుంట్లను గెలిపించాలన్నారు.ఈ ప్రచారంలో నాంపల్లి మండల ఎంపిపి రవీందర్‌రెడ్డి శ్వేత, జిల్లా మహిళ శిశు సంక్షేమశాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ, ఎరుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, బి.పులిరాజ్‌గౌడ్, గోపి, జిట్ట జగదీష్, ఆంజనేయులు, పూల యాదయ్య, ఈరటి మల్లేష్, సిహెచ్.విజయ్ తదితరులున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**చింతలపాలెం అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన 69 మంది లబ్ధిదారులకు జడ్‌పిటిసి చింతారెడ్డి చంద్రకళ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంకళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలను ఆడ బిడ్డల వివాహాల కొరకు ప్రవేశ పెట్టి వాటిని అమలు చేస్తున్నగొప్ప నాయకుడు సిఎం కెసిఆర్ అని కొనియాడారు. ఇవే కాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబీమా,రైతు బంధు తదితర పథకాలను ప్రవేశ పెడుతున్నారని వాటిని అమలు చేస్తున్నారన్నారు. కళా ్యణలక్ష్మి ్మ, షాదీముబారక్ పథకాలతో ఆడబిడ్డల తల్లిదం డ్రులకు వివాహం చేసే భారం తగ్గుతుందన్నారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక మాస పూజలు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



లయకారుడైన ఆదిశంకరునికి ఎంతో ప్రతీతిపాత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నార్కట్‌పల్లి మండలంలోని ఆలయాలలో కార్తీక ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారు.మండల కేంద్రంలో బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధానార్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో ప్రాత:కాల మరియు ప్రదోష కాల ప్రత్యేక పూజలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు.భక్తులు తెల్లవారుఘామునే దీపాలను వెలిగించి స్వామి వారిని పలు విధాలుగా కొలుచుకుంటున్నారు.ప్రతీరోజు ప్రాత:కాలంలో స్వామి వారికి పంచామృత, ఫలాభిషేకములు నిర్వహిస్తున్నారు.కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా తెల్లవారుఝామునే ఆకాశదీపం, మహాశివునికి పంచామృతాభిషేకములు, ఫలోదక,సుగంధద్రవ్య అభిషేకములను ఆచరించి కార్తీక దీపాలను వెలిగించి స్వామి వారిని పూజించి భజనలు చేశారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.కార్తీక మాసంలో ప్రాత:కాలంలో దీపాలతో స్వామిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని, కార్తీక మాసోత్స వాలలో ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.కార్యక్రమాలలో కళ్యాణి, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న,నాగమణి, రాజేశ్వరి, అన్నపూర్ణ, సుజాత, పద్మ, కవిత,శ్రీమతి, రమాదేవి,నర్స మ్మ,శైలజ, శ్రీనివాస్, కోటేశ్వర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐక్యతా దినోత్సవం

**చిట్యాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త** జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామ్ దుర్గారెడ్డి, మేనేజర్ ఫాతిమా, జూనియర్ అసిస్టెంట్ శంకరయ్య, కె. వెంకన్న, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి మార్గంలో నడిపించిన దార్శనికురాలు ఇందిరా గాంధీ అని, ఆమె జాతికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో సోమవారం మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరరం ఆయన మాట్లాడుతూ నిరుపేద బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయురాలు అని గుర్తు చేసుకున్నారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ కిష్టయ్య, కమాటి లింగయ్య, దుబ్బ కుమారస్వామి, బండ అంజయ్య, బుస్సు మధుసూదన్, అన్నెబోయిన రమేష్, అంబాల ప్రవీణ్, బండ లింగస్వామి, మారగోని అంజయ్య, నమ్ముల కిరణ్, నమ్ముల అనిల్, బండ భిక్షం, చెరుకుపల్లి బాబు, దొంతరబోయిన శేఖర్, నాగభూషణచారి, మిద్దెల మధు, చెరుకు వెంకటేష్, కొయగూర నరేష్, జవాజి మధు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించిన కాంగ్రెస్ పార్టీని మునుగోడు ఉప ఎన్నికల్లో ఆదరించి పాల్వాయి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డిసిసి కార్యదర్శి పోకల దేవదాసు, ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, గ్రామశాఖల అధ్యక్షులు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, నీలకంఠ లింగస్వామిలు కోరారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపును కోరుతూ సోమవారం మండలంలోని గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నుండి చౌటుప్పల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్ధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని, ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి విశేషమైన స్పందన లభిస్తుందని తెలిపారు. టిఆర్‌ఎస్, బిజెపిలు మునుగోడు అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, నాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో స్రవంతిరెడ్డి తండ్రి గోవర్ధన్‌రెడ్డి ఈ ప్రాంతానికి ఎంతగానో కృషి చేశారని, నేడు కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. టిఆర్‌ఎస్, బిజెపి నాయకులు డబ్బులు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేసి గెలిచేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని తెలవడంతో దాడులకు పాల్పడుతున్నారన్నారు. గుండ్రాంపల్లిలో బండ కిష్టయ్య, అన్నెబోయిన రమేష్, అన్నెబోయిన కృష్ణ, అంబాల ప్రవీణ్, నమ్ముల అనిల్, బండ భిక్షం, చెరుకుపల్లి బాబు, చెరుకు వెంకటేష్, పంతంగి ప్రణయ్, శివ, సాయి, సునీల్, చంద్రశేఖర్, పెద్దకాపర్తిలో అజిత్‌రెడ్డి, ఒర్సు శ్రీను, గంట్ల రవీందర్‌రెడ్డి, నూతి తిరుమలేష్, పొట్లపల్లి స్వామి, గుత్తా లవకుమార్, ఒర్సు సైదులు, ఏర్పుల కృష్ణ, గుంటోజు శంకర్, ఒర్సు వెంకన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను మోసం చేసిన కెసిఆర్‌కు గుణపాఠం చెప్పాలి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మునుగోడు మండలంలోని కోతులారంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ ఆధ్వర ్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమం లో చిట్యాల మండలానికి చెందిన బిజెపి నాయకులు శేపూరి రవీందర్, పల్లపు బుద్ధుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ధర్నాలు, రాస్తారోకోలు, సకల జనుల సమ్మె, కోర్టుల చుట్టూ తిరిగి, పోలీసుల లాఠీచార్జిలన్నింటిని ఎదురించి తెలంగాణ సాధిస్తే తెలంగాణ ఉద్యమకారులను మోసం తెలంగాణ ద్రోహులను అందలమెక్కించిన కెసిఆర్‌కు మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి విజయ్, గంజి గోవర్ధన్, నకిరేకల్ నియోజకవర్గ ఎస్సీ మోర్చా కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, ఉరుమడ్ల బూత్ కమిటీ అధ్యక్షులు ఈదుల పవన్, బొమ్మకంటి రాము, గంజి తులసిదాస్, విహెచ్‌పి జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాల లింగస్వామి, పాలకూరి వెంకన్న, పల్లపు వెంకటేష్, రూపని ఓంకార్, అమరోజు సందీప్, నవీన్, చేపూరి శ్రీను, మహేష్, నరసింహ, జగన్, శ్రీను, రామారావు, వెంకట్, సురేష్, రాము, అరుణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రత్నవరంలో పౌర హక్కుల దినోత్సవం

**నడిగూడెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త** మండలంలోని రత్నవరం గ్రామ ఎస్సీ కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు పలు సూచనలిచ్చారు. పౌర హక్కులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఏడుకొండలు, ఎంపివో లింగారెడ్డి, ఆర్ఐ సరస్వతి, ఏపిఎం రామలక్ష్మి, కార్యదర్శి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, ముజు బ్బర్ రెహ్మాన్, సైదులు, సిఆర్‌పి రామారావు, స్థానికులు గురవయ్య, వివిఎన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల క్షేత్ర పర్యటన

**నడిగూడెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త** మండలంలోని సిరిపురం గ్రామంలో రైతు శేషుకుమార్ చేపట్టిన సమీకృత వ్యవసాయ విధాన పద్ధతులను పరిశీలించేందుకు నాబార్డు ఆర్థిక సహకారంతో షార్పు సంస్థ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సింగారం క్లస్టర్ పరిధిలోని ఐదు గ్రామాల రైతులు సోమవారం క్షేత్ర పర్యటన సాగు చేసిన పంటలను పరిశీలించారు. కొబ్బరి, బంతి తదితర తోటల సాగును పరిశీలించి సాగు పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ఆశించిన ఫలితాలు వస్తున్నాయా అనే విషయమై క్షేత్ర పర్యటనలో తెలుసుకున్నారు. సమగ్ర నీటి యాజమాన్య కార్యక్రమంలో భాగంగా సమీకృత వ్యవసాయ విధానాలు ఎంత మేరకు ప్రయోజనాన్ని చేకూరుస్తున్నాయో క్షుణ్ణంగా పరిశీలించి సందేహాలను నివృతి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్‌లు అందజేయడంలో ఆందోళన వద్దు

**నడిగూడెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త** లైఫ్ సర్టిఫికెట్‌లు అందజేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు నవంబర్ 1 నుండి మార్చి 31 వరకు అవకాశం ఉన్న దున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి అంజయ్య తెలిపారు. ఫ్యామిలీ పెన్షనర్లందరూ టి యాప్ ద్వారా ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్‌లు నమోదు చేయించేందుకు మండల శాఖ పక్షాన ఏర్పాట్లు చేస్తున్నట్లు తేదీలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు. 2023, మార్చి 31 వరకు ఈ లైఫ్ సర్టిఫికెట్‌లు సమర్పించవచ్చని, నవంబర్ నెలాఖరు లోపు సర్టిఫికెట్‌లు అందజేయాలని వస్తున్న వార్తలు నమ్మవద్దన్నారు. గతంలో 85 శాతానికి పైగా లైఫ్ సర్టిఫికెట్‌లు అందజేసినట్లు అధికారులు ధృవీకరించారన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**నడిగూడెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త**




హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వయస్సుతో నిమిత్తం లేకుండా నెలకు రూ. 5 వేలు పెన్షన్ మంజూరు చేయాలని ఆల్ హమాలీల వర్కర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 5న సూర్యాపేటలో ఆల్ హమాలీ వర్కర్స్ జిల్లా రెండవ మహాసభ నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కోరారు. హమాలీల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కూలీ రేట్లు కూడా పెంచాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలన్నారు. హమాలీలు వృత్తిపరంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నందున వారి సమస్యల పరిష్కారానికి పాలకులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెండవ మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల వెంకన్న, నాయకులు కాసాని ఎల్లయ్య, నజీర్, సురేష్, నాగేశేషు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ హమాలీ వర్కర్స్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**మునగాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



ఈ నెల 5న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆల్ హమాలీ వర్కర్స్ జిల్లా రెండవ మహాసభ నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని ఆల్ హమాలీల వర్కర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో మిల్లు హమాలీ కార్మికులతో కలిసి మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎగుమతి, దిగుమతి చేసే కార్మికులు దాదాపుగా 30 వేల మంది ఉన్నారన్నారు. హమాలీ రంగంలో వివిధ పనులు చేసేటువంటి హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వయస్సుతో నిమిత్తం లేకుండా నెలకు రూ. 5 వేలు పెన్షన్ మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లులు, ఉచిత వైద్య సదుపాయం, పనిచేసే చోట సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మల్లెల వెంకన్న, నాగయ్య, రాములు, రవి, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధనలో ఎఐటియుసి పాత్ర కీలకం

**మునగాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



కార్మికుల హక్కుల సాధనలో ఎఐటియుసిది 102 ఏళ్ల సుదీర్ఘ ప్రస్తానమని, ఎన్నో కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించిందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ అన్నారు. ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలో ఆయన సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఎఐటియుసి అన్నారు. స్వా తంత్ర్యానికి పూర్వమే కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమించి 26 కార్మిక చట్టాలను సాధించిందన్నారు. నాడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఉద్యమించి నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగకుండా పోరాడి అనేక ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచి నిరంతరం సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నాయకత్వంలో ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, ఎస్‌కె లతీఫ్, జక్కుల గురుమూర్తి, రాఘవరెడ్డి, జక్కుల వీరశేఖర్, మల్సూరు, శివ, శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, నర్సిరెడ్డి, మహేష్, కరుణాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

**అనంతగిరి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సోమవారం మండల పరిధిలోని పాలవరం గ్రామ ఎస్సీ కాలనీలో ఆర్ఐ రజనీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు లేక దళిత, గిరిజన ప్రాంత ప్రజలు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన లేక పథకాలకు దూరమవుతున్నారన్నారు. రాజ్యాంగం నందు పొందుపర్చిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయించిన పథకాలను పొందడం హక్కుగా భావించాలని ఆయన తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇళ్ల పట్టాలు, ప్రభుత్వ భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల అవసరాలను అర్జీల రూపంలో తీసుకుని కార్యాలయానికి వచ్చి వారికి చట్టపరిధిలో న్యాయం చేయగలమని పేర్కొన్నారు. మనిషికి రాజ్యాంగపరంగా జీవించే హక్కు ఉందని, ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగనంత వరకు మీ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన విషయాలను ఉపయోగించుకుని ప్రతి ఒక్క పేద విద్యార్థి అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించబోయే మరుగుదొడ్ల వివరాలు, ఇంకుడు గుంతలు తదితర అంశాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లంకొండ నాగేంద్రమ్మ, ఎంపిటిసి మట్టపల్లి సంధ్య సైదులు, పంచాయితీ కార్యదర్శి రజిత, వార్డు సభ్యులు మాదాసు వెంకన్న, నాదస్ రవి, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపుకై ఇంటింటి ప్రచారం

**నాంపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో టిఆర్‌ఎస్ జిల్లా నాయకులు శీలం జగన్మోహన్‌రెడ్డి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించా రు. గ్రామంలో ప్రజలు డప్పుచప్పుళ్లతో స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి టిఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తు్న్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. సిపిఐ, సిపిఎం బలపర్చిన టిఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను, గణేష్, టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఏర్పుల యాదయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి



**పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఇందూరు సాగర్**
**దేవరకొండ అక్టోబర్ 31 ప్రభాతవార్త**
కామ్రేడ్ ఏర్పుల యాదయ్య స్ఫూర్తితో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై యువకులు, కార్మికులు, కర్షకులు అన్ని రంగాల ప్రజలు ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం ( పివైఎల్) రాష్ట్ర కార్యదర్శి ఇందూరు సాగర్ అన్నారు, సోమవారం మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్) జిల్లా కార్యవర్గ సభ్యులు ఏర్పుల యాదయ్య సంతాప సభను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు, ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నల్లగొండ జిల్లా అధ్యక్షులు నూనె సురేష్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు అంబటి చిరంజీవి, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు నరసింహ, రైతు కూలీ సంఘం నాయకులు వేముల శంకర్, బత్తుల అనిల్, నూనె లక్ష్మమ్మ, పెద్ద అంజయ్య, రాములు , తదితరులు పాల్గొన్నారు,

## మర్రిగూడలో జోరుగా బాలు నాయక్ ప్రచారం



**దేవరకొండ అక్టోబర్ 31 ప్రభాతవార్త**
మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి గెలుపే లక్ష్యంగా సోమవారం మర్రిగూడ మండలం వట్టిపల్లి, రాజపేట తండా, కొండూరు, తూర్పు తండాలలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, టీఆర్ఎస్ ఆలోచనలు ప్రజా వ్యతిరేక ఆలోచనలని ఆయన ఆరోపించారు, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రాజగోపాల్ రెడ్డి ఏనాడు మునుగోడు సమస్యలపై పోరాటం చేయలేదన్నారు, 2014లో గెలిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఏం వెలగబెట్టారని ఎద్దేవా చేశారు, కాంగ్రెస్ ను గెలిపిస్తే మునుగోడు ప్రజల కోసం అసెంబ్లీలో కేసీఆర్ తో పాల్వాయి స్రవంతి రెడ్డి పోరాటం చేస్తుందని బాలు నాయక్ అన్నారు, ఆయన వెంట పిసిసి నాయకులు కొండూరు గ్రామ ఇన్చార్జి సిరాజ్ ఖాన్, చింతపల్లి ఎంపీపీ భవాని పవన్, మాజీ జెడ్పిటిసి హరి నాయక్, చింతపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, యువజన కాంగ్రెస్ నేత కొర్ర రామ్ సింగ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఫుల్ సింగ్ నాయక్, వసంతు, శేఖర్ గౌడ్, ఖలీల్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**దేవరకొండ అక్టోబర్ 31 ప్రభాతవార్త**
దేవరకొండ పట్టణంలోని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 148 జయంతి , ఖేల్ ఇండియా కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు, పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి టుకె రన్ నిర్వహించి దేవరకొండ స్పోర్ట్స్ భవన్ లో జరిగిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రవీణ్ సింగ్ తో పాటు పలువురు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్రం అనంతరం దేశ విచ్ఛిన్ననికి కొందరు చేసిన కుట్రలను తిప్పికొడుతూ భారతదేశ ఐక్యతకు నిరంతరం పాటుపడ్డ గొప్ప నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు, కాగా పట్టణంలో వివిధ కాలనీలలో తిరుగుతూ ప్లాస్టిక్ నిషేధం, ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మోహినోదిన్, శంకర్ గౌడ్, కొండల్, తాళ్ల శ్రీధర్ గౌడ్, కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా పటేల్ జయంతి వేడుకలు



**డిండి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**
దింతినేని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2ఆధ్యర్యంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురష్కరించుకుని జాతీయ ఎక్తా దివస్సు ఘనంగా నిర్వంచారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఈటూర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం భారతదేశంలో విలీనం కాని సంస్థానాలను ఆన్నింటిని విలీనం చేసిన ఘనత అనాటి కేంద్ర హోంశాఖమంత్రి అయిన సర్దార్ వల్లా భాయ్ పటేల్ దే అన్నారు. ఆయన చూపిన చొరవతో ఈనాటి భారతదేశం స్వరూపన్ని కల్గి ఉన్నదని తెలిపారు. ఈ సందర్భంగాభారతదేశ ఐక్యమత్యం, సమగ్రత భద్రతను కాపాడాటానికి విద్యార్థులంత బాధ్యత వహించాటానికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమమ్ము ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 సంతోష్ కుమార్ యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ వై కృష్ణ అధ్యాపకులు పాండురంగయ్య ఉషారాణి ఆంజనేయులు బాలరాజు హర్ష కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఐ. టి. ఐ డిండిలో 3న స్పాట్ ప్రవేశం

**డిండి, అక్టోబర్ 31 ప్రభాతవార్త** ప్రభుత్వ ఐ. టి. ఐ డిండిలోని వివిధ కోర్సులలో మిగిలిన సీట్ల భర్తీకి పదవ మరియు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరాల వయస్సు పైబడిన అభ్యర్థుల అనే వెబ్ సైట్ 03.11.2022 ఉదయం 10.00 గంటలలోపు ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బయ్య మల్లయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ధరఖాస్తు చేసుకున్నవారు మరియు ఇంతకు ముందు వివిధ ఫీజులలో దరఖాస్తు చేసి సీటు రాని వారు రిజిస్ట్రేషన్ ఫారంతోపాటు అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 03.11.2022 తేదిన ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నము 2.00 గంటల వరకు స్పాట్ అడ్మిషన్ఖి కౌన్సెలింగ్ కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు అడ్మిషన్ ప్రక్రియ మొత్తము రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశాను సారము మెరిట్ ప్రకారము నిర్వహించబడును. వివరములకు 9441237136 ఫోన్ నంబర్ లో సంప్రదించాలన్నారు.

## అవార్డు పొందిన కుంటి గొర్ల కోటేష్



**నల్లగొండ అర్బన్ అక్టోబర్ 31 (ప్రభాతవార్త)**
నల్గొండ పట్టణం చత్రపతి శివాజీ కబడ్డీ స్పోర్ట్స్ క్లబ్బుకు చెందిన కుంటిగొర్ల కోటేష్ నల్గొండ జిల్లా జట్టు ప్రథమ స్థానం పొందడంలో ప్రధాన పాత్ర పోషించి, డిపెండర్ అవార్డుని ప్రధానం చేశారని స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మందడి నర్సిరెడ్డి, బొమ్మపాల గిరిబాబు వెల్లడించారు. ఈ నెల 28 నుండి 30 వరకు ఖమ్మం పట్టణంపట్టణంలో ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ క్రీడా ప్రదర్శన తొ నల్లగొండ జిల్లా ప్రదమ స్థానం పొందారు. గత 4 సంవత్సరాలుగా హైదరాబాద్ సాయ్ అకాడమీలో కోచ్లు శ్రీనివాసరావు, భాస్కరరావు సారధ్యంలో కోటేష్ శిక్షణ పొందుతున్నాడు.

## క్రీడాకారులకు ఫుట్బాల్స్ బహుకరణ

**నల్లగొండ అర్బన్ అక్టోబర్ 31 (ప్రభాతవార్త)**



నల్గొండ పట్టణంలోని మేకల అభినవ్ అవుట్డోర్ స్టేషన్లో చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్కు చెందిన క్రీడాకారులకు ఎల్ఐసి హౌసింగ్ కార్పొరేషన్ లో అసోసియేటెడ్గా పనిచేస్తున్న అంబటి మురళీధర్ ఫుట్బాల్స్ బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు మాట్లాడుతూ క్రీడాకారులకు చిన్న చిన్న సహాయాలే ఎంతో ఉపయోగపడతాయని తద్వారా క్రీడల్లో రాణించడానికి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించడానికి ఉపయోగపడతాయని తెలియజేశారని ఫుట్బాల్ కోచ్ మద్ది కరుణాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఫిట్నెస్ కోచ్ భాగిడి అర్జున్ సీనియర్ క్రీడాకారులు బెల్లి రాజు, జమీల, లతీఫ్ హుస్సేన్లు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**ఆలేరు టౌన్, ప్రభాతవార్త**
ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రి భారత రత్న ఇందిరా గాంధీ 38 వ వర్ధంతి వేడుకలు పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్ అధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నీలం పద్మ, సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి , మొదటి వార్డు కౌన్సిలర్ చింతలఫని శ్రీనివాస్, సింగల్ విండో డైరెక్టర్ కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ జైనొద్దిన్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి వల్లెపు ఉప్పలయ్య , ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్ , ఓబిసి పట్టణ అధ్యక్షులు పోరాల్ల సతీష్ ,సీనియర్ నాయకులు ఎగ్గిడి శ్రీశైలం , సత్యం సెట్ , సిద్ధారెడ్డి , ప్రభు ,ఆలేరు పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు పాము అనిత,ఆలేరు పట్టణ కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అయిలి లత , ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దడిగే అనిల్ , ఆలేరు నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కర్రే అజయ్ , యూత్ నాయకులు పర్రే రమేష్ ,అంగడి ఆంజనేయులు, బొడ శ్రీకాంత్, కర్రె మహేష్ ,ఎండీ జావిద్,తదితరులు పాల్గొన్నారు.

## వెంగల్ దాస్ వేంకటయ్యకు నీవాళ్ళు



**ఆలేరు టౌన్, ప్రభాతవార్త**
ఆలేరు పట్టణ కేంద్రం లో పురపాలక 8 వార్డు భరత్ నగర్ కు చెందిన వెంగల్ దాస్ వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో భారత్ యువజన సంఘం నాయకులు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో బివైఎస్ అధ్యక్షుడు బాసని ఉమాకాంత్, కటకం బాలరాజు, అందె భరత్, దిలీప్, గుజ్జ కృష్ణ తేజ, ఎం డి లతీఫ్, బాసని ప్రశాంత్, మంత్రి నవీన్, బసని ఉపేందర్, గుజ్జ ఉదయ్, బల్ల హరీష్ కడవేరి కిరణ్, పెండం ఉదయ్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీకి బయలుదేరిన ఆలేరు చేనేత కార్మికులు



**ఆలేరు టౌన్, ప్రభాతవార్త**
ఆలేరు పట్టణ కేంద్రంలో చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా చేనేతపై జిఎస్టి రద్దు కోసం ( పోస్ట్ కార్డు ఉద్యమం ) నిజాం కాలేజీ మైదానం నుండి అబిడ్స్ పోస్ట్ ఆఫీస్ వరకు నిర్వహించే ర్యాలీకి చేనేత సహకార సంఘం అధ్యర్యంలో, ఆలేరు మాజి సర్పంచ్ చింతకింది మురళి అధ్యక్షతన భారీ జన సమీకరణతో సోమవారం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ఉప సంహరించుకునేంతవరకు ధర్నాలు రాస్తా రోకోలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కార్యదర్శి ఎలగందుల రామ రుషి , సంఘం డైరెక్టర్లు అంకం మల్లేశం , రేగోటి వెంకటేష్ , రచ్చ సత్యనారాయణ , గుజ్జ పాండు , కార్మిక సంఘం ఉపాధ్యక్షులు , చింతకింది సిద్దులు , చెన్నూరి నాగయ్య , చింతగింది మార్కండేయ , రేగోటి వెంకటేష్ , కుర్రి మార్కండేయ , బేతి సత్యనారాయణ , చింతకింది రంగా , దుస్స విట్టల్ , పసునూరి యాదగిరి ,, బెతి అంజనేయులు , గుజ్జ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో తుంగతుర్తి కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**తుంగతుర్తి ప్రభాతవార్త**
మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు కోసం సోమవారం తుంగతుర్తి మండలానికి చెందిన పలువురు ప్రచారం చేశారు. ఈ మేరకు వారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మారగాని వెంకన్న, బండారు గౌతంరెడ్డి, మారగాని రమేష్, కలకోట సైదులు, పానుగంటి మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఐక్యత దినోత్సవం



**తుంగతుర్తి ప్రభాతవార్త**
భారతదేశ మొట్టమొదటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని డి.జి.ఆర్. ఏం డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్.ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ తన్నీరు రామ్మూర్తి మాట్లాడుతూ 300 పైగా సంస్థానాలను భారతదేశంలో కలిపిన యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఓంకార్ కిరణ్ తో పాటు అధ్యాపక సిబ్బంది వెంకటరెడ్డి, యాకయ్య, ,రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షాన నిలబడేది ఏఐటీయూసీ



**తుంగతుర్తి ప్రభాతవార్త**
కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఏఐటీయూసీ ముందుంటుందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బొంకూరు శ్యాంసుందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో 102 వ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండాను ఎగురవేసి మాట్లాడారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కార్మికుల పక్షాన నిలబడి నిలబడిన మొట్ట మొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు. నేటి పాలకులు కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్పొరేట్ రంగానికి పెద్ద పీట వేస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పోరాటాల ఫలితంగానే దేశంలో కార్మిక చట్టాలు అమలయ్యాయని ఆయన అన్నారు. గత పోరాటాలను స్మరిస్తూ ఏఐటియుసి బలోపేతం కోసం కార్మికులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట రామస్వామి మల్లెపాక లక్ష్మయ్య యల్లయ్య టి.వీరాస్వామి వెంకన్న నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా ఐక్యత దినోత్సవం

**తుంగతుర్తి ప్రభాతవార్త** భారతదేశ ఐక్యత అభివృద్ధి సురక్ష కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తాసిల్దార్ రాంప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భారతదేశ మొట్టమొదటి హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్. విజయ్ కుమార్. డిప్యూటీ తాసిల్దార్ పుష్ప. ఆర్ఐ రవీందర్ రెడ్డి. మహమూద్ అలీ. తో పాటు కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు వరం లాంటిది కళ్యాణలక్ష్మి

**తుంగతుర్తి ప్రభాతవార్త** కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని ఎంపీపీ గుండె గాని కవిత రాములు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ ఆడపడుచులకు సీఎం కేసీఆర్ ఒక అన్నగా అండగా ఉన్నాడని అన్నారు. ఈ మేరకు 77 మంది లబ్దిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాంప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ పుష్ప, ఆర్ ఐ. రవీందర్ రెడ్డి తో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**తుంగతుర్తి ప్రభాతవార్త**
తమతోపాటు పదవ తరగతి వరకు చదువుకున్న మిత్రుడు మండల కేంద్రానికి చెందిన మల్లెపాక రమేష్ అకాల మరణం చెందడంతో తోటి స్నేహితులు కలత చెందారు. మిత్రుని కుటుంబానికి అండగా నిలబడి. అతని బిడ్డ పేరున రూ. 40000 బ్యాంక్?లో డిపాజిట్ చేసిన ఆ పత్రాలను సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మల్లెపాక రవీందర్,నారబోయిన అనిల్, పచ్చిపాల రవి, తాటిపాముల ఉపేంద్ర చారి, యాకూబ్ అలీ తదితర మిత్రులు ఉన్నారు.

## ఘనంగా కార్తీక సోమవారం



**పెన్ పహాడ్ అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
భక్తులతో పోటెత్తిన నాగులపహాడ్ శైవక్షేత్రం తెల్లవారు జామునుండే ప్రత్యేక పూజలు చేసి దీపాలు వెలిగించిన శివస్వాములు, భక్తులుహిందూ మతంలో కార్తీక మాసం ప్రత్యేకమైనది. సాక్షాత్తు భగవంతుడు శివునికి పరమ పవిత్రమైన మాసం ఇది. ఈ నెలలో సోమవారం నాడు ఉపవాసం ఉండి భగవంతుని పూజించి దానధర్మలు చేసినవారికి పాపాల నుంచి విముక్తి లభించడమే కాకుండా మోక్షం లభిస్తుందని అంటారు. అందుచేత కార్తీక సోమవారం శివాలయాలను దర్శించడం చాలా మంచిదని అంటారు. ఈ నేపథ్యంలో ప్రముఖ శైవ క్షేత్రంగా పేరు పొందిన మండలంలోని నాగులపహాడ్ త్రికుటేశ్వర ఆలయానికి తెల్లవారు జామునుండే భక్తులు పోటెత్తారు. ముఖ్యంగా మహిళా భక్తులు ఆలయ తీరాన ఉన్న మూసీ నదిలో స్నానమాచరించి కార్తీక దీపాలు వెలిగించారు. కార్తీక సోమవారం కావటంతో శివస్వాములు చేసిన పూజలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో త్రికుటేశ్వర ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కొండ జానకిరాములు, శివ మాలదారులు రావుల తిరుపతయ్య, పాలకూరి సత్యం, కుక్కడపు రవి, వెంకన్న, సుమన్, శ్రీకాంత్, నాగయ్య, హరీష్, ఏసు మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండలంలో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రాజపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త**
రాజపేట మండలంలో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టార్ జ్యోతిర్మయి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, పిఏసిఎస్ సీఈవో సిల్వేరు శేఖర్, ఏఈఓ అంజయ్య, రైతులు, పిఏసిఎస్ సిబ్బంది శివరాములు, బిక్షపతి, శివ ,ఉప్పలయ్య, రఘుపాల్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు. రాజాపేట, పాముకుంట, సింగారం, కుర్రారం, పారుపల్లి, బొందుగుల, సోమవారం, రేణిగుంట, బేగంపేట, చల్లూరు, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిబంధనల ప్రకారం ధాన్యం ఉండాలని తెలిపారు.

## రాజపేటలో ఇందిరమ్మకు ఘన నివాళి

**రాజపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



రాజపేట మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ మాజీ అధ్యక్షులు మంచాల వీరేశం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బెడిదె నర్సింలు, ఎర్రగోకుల చంద్రయ్య, నమిల విజయ్ ,శంకర్ తదితరులున్నారు .ఈ సందర్భంగా ఇందిరమ్మ సేవలను కొనియాడారు.

## నవంబర్ 8న యాదాద్రి ఆలయం మూసివేత



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 31 ప్రభాతవార్త**
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం నవంబర్ 8వ తేదీ మంగళవారం రోజు సంపూర్ణ చంద్రగ్రహణం పురస్కరించుకొని మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో గీత తెలిపారు. సోమవారం విలేకరులకు వివరాలు తెలుపుతూ నవంబర్ 8వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 2:37 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం ప్రారంభమై సాయంత్రం 6:19 నిమిషములకు సమాప్తం అవుతున్నందున చంద్రగ్రహణం కారణంగా ప్రధానాలయము, ఉపాలయంలో, అనుబంధాలయంలో మూసివేస్తున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం 8:15 నిమిషాల లోపు నిత్య కైంకర్యములు, నివేదన ముగించుకొని దేవాలయాన్ని మూసివేసి అదే రోజు మంగళవారం రాత్రి 8 గంటలకు ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమం తో పాటు నిత్య కైంకర్యములు నివేదన గావించి రాత్రి 10 గంటలకు స్వామివారి ఆలయం మూసి వేయబడుతుందని ఈవో వివరించారు. మరుసటి రోజు 9వ తేదీ బుధవారం యధావిధిగా నిత్య కైంకర్యంలో నిర్వహించబడతాయని ఈవో చెప్పారు. 8వ తేదీ ఉదయం 3 గంటలకు ఆలయాన్ని తెరచి3గంటలనుండి 3:30 వరకు సుప్రభాతం 3:30 నుండి 4:30 వరకు ఆరాధన మరియు బాల భోగం 4:30 నుండి 5:30 వరకు నిజాభిషేకం 5:30 నుండి 6:15 నిమిషాల వరకు సహస్రనామార్చన, 6:15 నిమిషముల 7:30 వరకు ఉభయ దర్శనములు, 7:30 నుండి 8:15 నిమిషాల వరకు మధ్యానిక ఆరాధన నివేదన, చాత్పర, ద్వారబంధన కార్యక్రమాలు ఉంటాయని రాత్రి 8 గంటలకు ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ ప్రాయశ్చిత్త హోమం, నవ కలశాభిషేకం, ఆరాధన, అర్చన, నివేదన, చాత్పర కార్యక్రమాలు జరిపి రాత్రి 10 గంటలకు శయనోత్సవం ద్వారబంధనం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారి కి నిర్వహించు అన్నకుటోత్సవం లాంచనంగా నిర్వహించబడుతుందని తెలిపారు. స్వామి వారి ఆలయం అనుబంధ దేవాలయంలో మరియు సత్యనారాయణ స్వామి వారి వ్రతములు వాహన పూజలు చంద్రగ్రహణం సందర్భంగా ఎనిమిదవ తేదీ మంగళవారం 8:15 నిమిషముల లోపు మూసివేయబడుతుందన్నారు. చంద్రగ్రహణం సందర్భంగా 8వ తేదీ భక్తులచే నిర్వహించబడే నిత్య కళ్యాణం, శాశ్వత కళ్యాణం, శాశ్వత బ్రహ్మోత్సవములు, ఊరేగింపు సేవలు రద్దు చేయబడతాయని తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఈవో చెప్పారు.

## గుర్తింపు కార్డులతోనే ఓటు వేయాలి

**మర్రిగూడ, అక్టోబర్ 31 ప్రభాతవార్త** ఈ నెల 3న జరగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటర్లు పోలింగ్ కేంద్రానికి ఓటర్ స్లిప్తో పాటు ఎన్నికల సంఘం అధికారకంగా గుర్తించిన 12 కార్డులలో ఏదో ఒక దానిని తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వినయ్కృష్ణారెడ్డి తెలిపారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల ప్రకారం అక్టోబర్ 14న జారీ చేసిన ఆదేశాల ఆధారంగా ఓటర్ స్లిప్లను గుర్తింపు కార్డుగా పోలింగ్ సిబ్బంది అనుమతించరాదని, దానితో పాటు ఫోటో స్పష్టంగా ఉన్న అక్షర దోషం లేని ఎన్నిల గుర్తింపు కార్డును పోలింగ్ కేంద్రానికి ఖచ్చితంగా తీసుకురావాలన్నారు. ఓటర్ గుర్తింపు కార్డు అందుబాటులో లేని పక్షంలో ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటో ఉన్న బ్యాంకు పాస్బుక్, పోస్టాఫీస్ పాస్బుక్, కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసిన ఫోటోతో ఉన్న ఆరోగ్య కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్కార్డు, స్మార్టు కార్డు, పాస్పోర్టు, ఫోటో ఉన్న పెన్షన్ పత్రం, ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక మంత్రిత్వశాఖ జారీ చేసిన దివ్యాంగ గుర్తింపు కార్డు వంటి 12 గుర్తింపు కార్డులను ఎన్నికల సంఘం అధికారకంగా ప్రకటించిందని, వీటిలో దేనినైనా ఒకదానిని తమ వెంట పోలింగ్ కేంద్రానికి తీసుకురావాలని ఆయన కోరారు. పాస్పోర్టు ద్వారా ఓటు హక్కును పొందిన ప్రవాస భారతీయులు మాత్రం ఖచ్చితంగా తమ ఒరిజినల్ పాస్పోర్టును మాత్రమే ఓటర్ స్లిప్తో పాటు పోలింగ్ కేంద్రానికి తీసుకురావాలని ఆయన సూచించారు.

## కెజిబివిలో మొక్కల నాటుట

**మర్రిగూడ, అక్టోబర్ 31 ప్రభాతవార్త**
మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యంలో సోమవారం ఐఎన్ఆర్ఈఎం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ లింగంపల్లి కళ్యాణ్ మాట్లాడుతూ గతంలో కెజిబివిలో పిల్లల డెంటల్ ఫ్లోరోసిస్, బోన్డెన్సిటీ పరీక్షలు నిర్వహించామని, ఆ పరీక్షల్లో ఎక్కువ మంది బోన్ డెన్సిటీ బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తేలిందన్నారు. సరైన పౌష్టికాహారం అందకపోవడమే ఈ సమస్యకు కారణమని, సమస్య పరిష్కారానికి గాను పౌష్టికాహారాన్ని అందించే మొక్కలు ఉసిరి, జామ, నిమ్మ, కరివేపాకు, మామిడి, మునగ, బత్తాయి మొక్కలను కెజిబివిలో పెంచి వాటి నుండి వచ్చే ఫలాలను పిల్లలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్లోరోసిస్ భాదితులకు న్యూట్రిషన్ కిట్స్ అందించడం, అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేయడం, తరుచుగా జనావాసాల్లో ఉంటూ ప్రజలందరికీ న్యూట్రిషన్, సేఫ్ డ్రింకింగ్ వాటర్పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 16 అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ వాసవి, భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

**నాంపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**
ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జి మురళీధర్రావు ఆరోపించారు.



సోమవారం మండలంలోని పెద్దాపురంలో నిర్వహించిన రోడ్షోలో ఆయన మాట్లాడుతూ అధికార టిఆర్ఎస్ పార్టీ మంత్రులే బిజెపికి ఓట్లు వేస్తే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని ప్రజలను బెదిరిస్తుంటే తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఉప ఎన్నికలు సజావుగా జరగాలంటే ఎన్నికల కమీషన్ కఠినంగా వ్యవహరించాలన్నారు. మునుగోడులో అధికార పార్టీ ప్రజాప్రతినిధుల కార్లు వందల కొద్ది తిరుగుతున్నాయని, పోలీసులు వాటిని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు సరిగా పనిచేయడం తూతూ మంత్రంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారన్నారు. తెలంగాణలోని ఇతర జిల్లాల నుండి లిక్కర్ను అధికార పార్టీ పెద్ద ఎత్తున మునుగోడుకు తరలిస్తుందని, కోట్ల రూపాయలు మునుగోడుకు తీసుకువచ్చారని, మునుగోడులో టిఆర్ఎస్ మందు, డబ్బుతో రాజకీయాలు చేస్తుందన్నారు. మునుగోడు ప్రజలు అధికార పార్టీ ఇచ్చే డబ్బును తీసుకోనైనా ప్రజాస్వామ్యం, ధర్మానికి ఓటు వేయాలని కోరారు. అధికారాన్ని దుర్వినియోగం చేసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. మునుగోడు ఓటర్లు ఓటుతో కల్వకుంట్ల చంద్రశేఖర్రావు కుటుంబ పాలనకు స్వస్తి పలకాలన్నారు. ప్రజలు బిజెపి వైపే ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండా నగేష్, మాజీ సర్పంచ్ కోట్ల నర్సింహ, లింగస్వామి, పల్లె లింగయ్య, కూరాకుల శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రేయర్ వారియర్స్ ఇండియా వార్షికోత్సవం

**పెన్ పహాడ్ అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఆరాధ్య గ్లోబల్ మినిస్ట్రీస్ లో పాస్టర్ పొడపంగి సునీల్ బాబు ఆధ్వర్యంలో ప్రేయర్ వారియర్స్ ఇండియా మొదటి వార్షికోత్సవం సందర్భంగా ప్రార్థన ధూపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సునీల్ బాబు ప్రసంగిస్తూ 29 రాష్ట్రాలు, తొమ్మిది కేంద్ర పాలిత ప్రాంతాల పాలకులు అధికారులు ప్రజలు గురించి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వివిధ ప్రాంతాల నుండి పాస్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు పేరాల రాజరత్నం, పాస్టర్లు జీవరత్నం, రవి నాయక్, ఇమ్మానుయేలు, సీమోను, లాజరు, రవీందర్ ,సుదర్శన్, రమేష్, సామెల్ ,సైదా, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అవగాహన

**పెన్ పహాడ్ అక్టోబర్ 32 ప్రభాతవార్త:**



కొనుగోలు కేంద్రాల నిర్వహణపై నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శేషగిరిరావు మాట్లాడుతూ రైతుల వానాకాల ధాన్య సేకరణకు ఏ గ్రేడ్ కింద క్వింటాల్ కు మద్దతు ధర 2060 రూ.లు,బి గ్రేడ్ కింద క్వింటాల్ కు 2040 రూ.లు ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొని వచ్చే రైతులు మట్టి, రాళ్ళు, చెత్త, తేమ లేకుండా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఈ నెల మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు కావాల్సినవి సామగ్రి సమకూర్చుకోవాలని అన్నారు. కాగా మండలంలో ఐకేపీ, పిఏసిఎస్ కేంద్రాల ఆధ్వర్యంలో మొత్తం 9 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు, 19 వేల ఎకరాలలో సాగు చేసిన దిద్దురకం ధాన్యాన్ని సేకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అజయ్, ఏఓ కృషసందీప్, సీసీలు సైదయ్య, చెన్నయ్య, ఏఈఓలు సంధ్య, మనోజ్, రేణుక, సుష్మ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.